
బుధవారం : 16/03/2011

పాత సంచికలు | ఈ-పేపర్ | క్లాసిఫైడ్స్ | మై ప్రొఫైల్ | రిజిస్ట్రేషన్ | లాగిన్




సెర్చ్

హోమ్
ప్రపంచం
జాతీయం
రాష్ట్రీయం
జిల్లాలు
స్పోర్ట్స్
సినిమా
ప్రవాస భారతం
పెళ్ళిచూపులు
గ్యాలరీ
అభిప్రాయం
బిజినెస్
ఫ్యామిలీ
విద్య
బుల్లితెర
ఆదివారం
Have Fun
Special
Cinema
Columns
Kathalu
Serials
Home Theatre
Health
Pidugu

Book Review
Mini Poem
Legend
Bhakti
Tarot
Raasi Phalalu
Cartoons & Jokes
Photographs

హోం > వివరాలు

## కిసుక్కు

నా వల్ల కాదురోయ్!
"అందరినీ సిగరెట్లు మానమని నువ్వు మాత్రం మానవెందుకూ?"
"నేను మానితే ఎలా? దీనివల్ల వచ్చే చెడు ఏమిటో ఎప్పటికప్పుడు తెలుసుకుని అందరికీ చెబుతూ ఉండొద్దూ."
ఈదలేక మెట్ల మీద...
ఈత నేర్చుకోవడానికొచ్చి స్విమ్మింగ్‌పూల్ మెట్ల మీద జారిపడ్డాడు మన్మథరావు.
"ఈ మెట్లే ఇంత ప్రమాదకరంగా ఉన్నాయి. బాగా ఈత వచ్చాక గాని ఇక్కడకు రాకూడదు" అన్నాడు వెంట వచ్చిన భార్యతో.
తిక్క కుదిరింది!
జేబులోంచి డబ్బు తీస్తున్న భార్యని కేకలేశాడు గుర్నాథం.
"ఏమేవ్! నేను నీ మొగుణ్నే కాదు. ఓ పోలీసాఫీసర్ని కూడా. జేబు దొంగతనం నేరానికి నిన్ను అరెస్ట్ చేయగలను."
"అయితే, ఇదిగో ఈ ఇరవై తీసుకుని కేసు మూసెయ్యండి" అందా ధర్మపత్ని.
పర్‌ఫెక్ట్ డ్రైవింగ్!
"హలో! గోపాల్రావ్ గారేనా?"
"అవును... గోపాలరావునే! మీరెవరు?"
"విజయా మోటార్ వర్క్స్ గ్యారేజి నుండి మాట్లాడుతున్నాను. ఇప్పుడే మీ భార్యగారు మీ కారు తీసుకుని మా గ్యారేజీలోకి వచ్చారు. రిపేరింగ్ చార్జీల గురించి ముందుగా మీకు చెబుదామని."
"రిపేరు చేయండి. చార్జీలు పంపిస్తాను."
"కారు రిపేరింగ్ చార్జీల సంగతి కాదు సార్ నేనడిగేది. మా వర్క్ షాప్ గేటు, గోడల రిపేరింగ్ చార్జీల గురించి."
ఉలిక్కిపడి లేచా!
"పదేళ్ళ తరువాత ఇవాళ అలారం వల్ల లేవగలిగాను"
"ఇంతకాలం అది సరిగా పనిచేయలేదా?"
"నేనెంతసేపటికీ నిద్ర లేవకపోతే, మా ఆవిడ ఆ అలారంతో నా నెత్తిన రెండు కొట్టింది. ఠక్కున లేచాను"
ఫీజు కోసం!
"అంత గట్టిగా మాట్లాడకండి. నాకేం చెవుడు లేదు" అన్నాడు జడ్జి.
"కానీ మిలార్డ్, నా క్లయింట్‌కు చచ్చేంత చెముడు" అన్నాడు లాయర్.
"దానికీ దీనికీ ఏమిటి సంబంధం?"
"నాకు డబ్బిచ్చేది అతనే! ఏం వాదించానో అతనికీ వినిపించకపోతే ఎలా?"
- వి.బాలకృష్ణ పామర్రు

భలే సెప్పావ్ నాన్నోయ్!
కూతురు: నాన్నా! శాస్త్రీయ సంగీతానికి, డిస్కోకి ఉన్న తేడా?
తండ్రి: ఆడించడంలోనే తేడా. ముందు దానికి తలలాడిస్తారు. వెనక దానికి కాళ్లాడిస్తారు.

- వై.కె.మూర్తి
సూర్యారావుపేట్
సిసలైన విద్యార్థి!
కంప్యూటర్ ఫ్యాకల్టీ: భార్యాభర్తల సంబంధం ఎలా ఉండాలో చెప్పగలవా?
విద్యార్థి: హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లా కలిసిమెలిసి ఉండాలి సార్.
- బోడాల నిర్మల్‌రావు
బరంపురం, ఒడిశా
ప్చ్... అంతేమరి!
"పెళ్లికి షష్టిపూర్తికి తేడా తెలుసా?"
"ఆశ-నిరాశ"
ఆ మాత్రం తెల్దా!
బిజినెస్ మాగ్నెట్‌ని ఎలా పెళ్లి చేసుకున్నావే?" అడిగింది అంబుజం.
"అట్రాక్ట్ అయ్యి" చెప్పింది ఆనందం.
- ప్రతాప వెంకట సుబ్బారాయుడు
సైనిక్‌పురి
నీకింకా తెలిసినట్టులేదుగా!
ఏకాంబరం: నీ నెత్తిమీద ఆ బొడిపెలు ఏంట్రా?
చిదంబరం: మీ ఆవిడ మీద ఓ జోక్‌వేసి చూడు. తెలుస్తాది.

